నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 06, అక్టోబర్ 2023
పేజీలు: 04



# ప్రతిపక్షాలకు దిమ్మతిరగాలి

- మంత్రి కేటీఆర్ పర్యటన దిగ్విజయం చేద్దాం
- ఈ నెల 8న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అచ్చంపేటకు రాక
- లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన
- సభాస్థలిని పరిశీలిస్తున్న విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)చారకొండ వెంకటేష్ అక్టోబర్ 5:

ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా ఐటీశాఖ మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. భారీ పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈనెల 8వ. తేదీన అచ్చంపేట పర్యటనను వస్తున్నారని, అందుకు నియోజకవర్గంలో ఉన్న టిఆర్ఎస్ శ్రేణులు, యువకులు, కార్యకర్తలు అచ్చంపేట ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి వచ్చి మిగతా 2లో..



# నిరుద్యోగులకు జాబ్‌మేళా

- ఆర్ఐటీఐ ప్రిన్సిపల్ జయమ్మ

2



## పేరు మార్చుకున్న బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ గురించి
# మాట్లాడే అర్హత లేదు

- ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే పార్టీ కాంగ్రెస్ కాదు..: ములుగు ఎమ్మెల్యే సీతక్క..
- నాటి నుంచి పేదల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్సే: ఝాన్సీ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, దేవరుప్పుల ప్రతినిధి–అక్టోబర్ 5:

కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్ర నేడు పాలకుర్తి నియోజక వర్గంలోని దేవరుప్పుల మండలము,రామరాజు పల్లి గ్రామంలో పాలకుర్తి నియోజక వర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ ముఖ్య అతిథిగా యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ప్రజా పోరాటాల గడ్డ ఈ పాలకుర్తి గడ్డ అని ఇక్కడ రాళ్ళు కూడా మిగతా 2లో..



## ‘అచ్చంపేట’లో బీఆర్ఎస్‌కు
# బిగ్‌షాక్

- కాంగ్రెస్‌లోకి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి
- వాడీవేడిగా అచ్చంపేట రాజకీయాలు

పార్టీకి గుడ్‌బై చెప్పిన ఎంపీపీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు అగ్రనేతలు

3



# ప్రతిపక్షాలకు దిమ్మతిరగాలి



(మొదటి పేజీ తరువాయి..)

దిగ్విజయం చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలిపారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తూ, అచ్చంపేట అభివృద్ధి కొరకు నేను అడిగిన వెంటనే కాదనుకుంటా నిధులు మంజూరు చేస్తూన్న విజయ్ ఉన్న నాయ కుడు సీఎం కేసీఆర్ అన్నారు. అదే దిశ లో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అభివృద్ధికి బాటలు వేస్తూ మంచి మార్గ నిర్దేశంలో ముందు చూపుతో తీసుకెళ్తున్న యువ నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈనెల 8న. మన అచ్చంపేట ప్రాంతానికి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమా లు, ప్రారంభోత్స వాలు పాల్గొననున్నా రని ఈ సందర్భంగా తెలిపారు. మన అచ్చంపేట నియోజకవర్గం ప్రజల చిరకాల వాంఛగా నిలిచిన సాగునీరు ప్రాజెక్టులను శంకుస్థాపన ప్రారం భోత్స వాలు చేయుటకు వస్తున్నారని తెలిపారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టనున్న శ్రీ ఉమామహేశ్వర, లక్ష్మి చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న, నిరంజన్ షావలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రాష్ట్ర పురపా లక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన నిర్వహించను న్నట్లు తెలిపారు. అనంతరం పైలాన్ ఆవిష్కరణ చేయనున్నా రని తెలిపాడు. నియోజకవర్గంలోని ప్రజలు, రైతులతో భారీ బహిరంగ సభ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు, అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చాడు. తధానంతరం అచ్చంపేట పట్టణంలోని ఈనెల 8వ తేదీ న మంత్రి కేటీఆర్ పర్యటనకు వస్తున్న సందర్భంగా సభాస్థలి దగ్గర స్థలం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



## పేరు మార్చుకున్న బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ గురించి

# మాట్లాడే అర్హత లేదు

(మొదటి పేజీ తరువాయి..)

దిగ్విజయం చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం సాధించుకున్న అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలిపారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తూ, అచ్చంపేట అభివృద్ధి కొరకు నేను అడిగిన వెంటనే కాదనుకుంటా నిధులు మంజూరు చేస్తూన్న విజయ్ ఉన్న నాయ కుడు సీఎం కేసీఆర్ అన్నారు. అదే దిశ లో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అభివృద్ధికి బాటలు వేస్తూ మంచి మార్గ నిర్దేశంలో ముందు చూపుతో తీసుకెళ్తున్న యువ నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈనెల 8న. మన అచ్చంపేట ప్రాంతానికి వచ్చి పలు అభివృద్ధి



కార్యక్రమా లు, ప్రారంభోత్స వాలు పాల్గొననున్నా రని ఈ సందర్భంగా తెలిపారు. మన అచ్చంపేట నియోజక వర్గం ప్రజల చిరకాల వాంఛగా నిలిచిన సాగునీరు ప్రాజెక్టులను శంకుస్థాపన ప్రారం భోత్స వాలు చేయుటకు వస్తున్నారని తెలిపారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టనున్న శ్రీ ఉమామహేశ్వర, లక్ష్మి చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న, నిరంజన్ షావలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రాష్ట్ర పురపా లక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన నిర్వహించను న్నట్లు తెలిపారు. అనంతరం పైలాన్ ఆవిష్కరణ చేయనున్నా రని తెలిపాడు. నియోజకవర్గంలోని ప్రజలు, రైతులతో భారీ బహిరంగ సభ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు, అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చాడు. తధానంతరం అచ్చంపేట పట్టణంలోని ఈనెల 8వ తేదీ న మంత్రి కేటీఆర్ పర్యటనకు వస్తున్న సందర్భంగా సభాస్థలి దగ్గర స్థలం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు

# జాబ్‌మేళా

- ఆర్ఐటీఐ ప్రిన్సిపల్ జయమ్మ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)
చారకొండ వెంకటేష్ అక్టోబర్ 5:

**ఐటీఐ, టెన్త్ ఉత్తీర్ణులైన** యువతి యువకులకు రేపు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామం ఆర్ఐటిఐ ప్రభుత్వ కళాశాల నందు జాబు మేళ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆధ్వర్యంలో క్వ్యాస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అదేవిధంగా వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ద్వారా ఖాళీగా ఉన్న 200 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ జాబ్ మేళా 7 - 10 - 2023 శనివారం రోజు ఉదయం 10:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ జయమ్మ తెలిపారు. పదవ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణులై అర్హత కలిగిన ప్రతి ఒక్కరు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి, యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఎన్నికైన వారికి ప్రతినెల రూ. 12000/- నుండి రూ.15000/- వరకు జీతం ఇవ్వడం జరుగుతుందాని తెలిపారు. క్వ్యాస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఎస్బిఐ బ్యాంకులలో క్రెడిట్ కార్డు సేల్స్ సర్వీస్ చేయుటకు, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ (భాగ్యనగరం)లోని వివిధ ప్రవేటు కార్యాలయాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుం దని తెలిపారు. సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని కోరారు. ఎవరికైనా సందేహం ఉన్నట్లయితే ఐటిఐ కళాశాల సిబ్బందికి 9951 70 7945 లేదా 9603012267 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ జయమ్మ తెలిపారు.

# అచ్చంపేటలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన ఎంపీపీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు అగ్రనేతలు
- కాంగ్రెస్ గూటికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి
- వాడీవేడిగా అచ్చంపేట రాజకీయాలు









ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటిఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 5:

అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గరోస్తున్న కొద్దీ రాజకీయాలు వాడి వేడిగా (హాట్ టాపిక్)గా మారుతున్నాయి. నియోజకవర్గంలో గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉండడంతో ప్రతిపక్షాల నేతల గుండెల్లో రైళ్లు పరిగెంచే విధంగా పార్టీ పటిష్టంగా ఉన్నది. ఎన్నికల వేడి సమీపిస్తున్న కొద్దీ అచ్చంపేట రాజకీయాలు ఊహకు అందని విధంగా తలకిందులుగా మారుతున్నాయి. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఒక్కసారిగా టిపిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలోని ఒక ఎంపీపీ, ఇద్దరు జడ్పిటిసిలు, అచ్చంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఒకరితో పాటు మాజీ ఎంపీపీ ముఖ్యమైన బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ జెండా కిందికి వెళ్లడం జరిగింది. గురువారం ఉన్నట్టుండి ఒకేసారి బిఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్ర నేతలు కాంగ్రెస్ గూటికి వెళ్లడం పట్ల నియోజకవర్గంలో హార్ట్ హార్ట్‌గా రాజకీయ వేడి వాతావరణంగా మారింది. ఏ నోట విన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారన్న విషయంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతుంది.

### బీఆర్ఎస్‌ని వదిలి కాంగ్రెస్ జెండా కిందికి వెళ్ళింది ఎవరెవరు..

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం నుండి బిఆర్ఎస్ పార్టీలో ఉన్న అగ్ర నేతలు ఒక్కసారిగా కాంగ్రెస్ గూటికి చేరడంతో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలపడుతుందన్న ఆత్మవిశ్వాసంతో మరింత దూకుడు పెంచుతుంది. ఉప్పునుంతల మండల ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, ఉప్పునుంతల జడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, అచ్చంపేట జడ్పిటిసి మంత్రియా నాయక్, అచ్చంపేట వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎం రెడ్డి, ఉప్పునుంతల మండల సీనియర్ నాయకుడు తిప్పర్తి నరసింహారెడ్డి, అచ్చంపేట వైస్ ఎంపీపీ అమరావతి, తిరుమలాపూర్ సర్పంచ్ ప్రతాపరెడ్డి ఇప్పలపల్లి సర్పంచ్ లక్ష్మణ్ లు ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరడం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వచ్చిన వారిని సాధారణం గా కండువాగప్పి ఆహ్వానించారు. అదేవిధంగా బీఎస్పీ పార్టీలో గత కొంతకాలంగా అచ్చంపేట నియోజకవ ర్గం ఇన్చార్జిగా కొనసాగిన కొయ్యల శ్రీనివాసులు కూడా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఎలాగైనా అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేషెందుకు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ క్షేత్రస్థాయిలో ప్రణాళికను సిద్ధం చేస్తున్నాడు.

మరోపక్క రెండు పర్యాయాలుగా అచ్చంపేటలో గులాబీ జెండా రెపరెపలాడడం జరిగింది. ముచ్చటగా మూడోసారి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగర వేయడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అనేక విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

### అచ్చంపేటలో నువ్వా.. నేనా? అన్న విధంగా రాజకీయాలు..

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అచ్చంపేట లో ఓ పక్క అధికార బిఆర్ఎస్ పార్టీ, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ గెలుపు ఓటమి ఎవరి ధీమా వాళ్లు అన్న విధంగా పార్టీ బలోపేతం కోసం ఇరు వర్గాల నేతలు అచ్చంపేటలో నువ్వా.... నేనా.... అన్న విధంగా ప్రజల మధ్యలో ఉండి ప్రచారాలు చేస్తున్నారు. ఏది ఏమైనా గురువారం బిఆర్ఎస్ పార్టీలో ఉన్న అగ్ర నేతలు ముక్కుమ్మడిగా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై రాజకీయ వాతావరణ వేడెక్కింది. అచ్చంపేటలో ప్రస్తుతం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ గట్టిగా ఉందని నియోజకవర్గం ప్రజలు అంటున్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ చాప కింద నీరులా పార్టీ బలోపేతం చేసేందుకు అచ్చంపేట బాధ్యులు దేవని సతీష్ మాదిగ, శ్రీకాంత్ బీమా లు క్షేత్రస్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తూ ప్రజల వద్దకే వెళుతున్నారు. అచ్చంపేటలో దళితులు ఎక్కువగా ఉండటంపై బీఎస్పీ పార్టీ ఇన్చార్జి నాగార్జున గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడు. మరోపక్క తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మోపతయ్య ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు దగ్గరవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అచ్చంపేటలో రాజకీయాలు వాడివేడిగా కొనసాగోచ్చని అచ్చంపేట ప్రజానీకం చర్చించుకుంటున్నారు. అచ్చంపేట గడ్డలో ఏ పార్టీ జెండా ఎగర పోతుందో మరికొన్ని రోజులు వేచి చూడవలసిందేనంటున్నరు.

# అచ్చంపేటలో బీఆర్ఎస్‌లోకి వలసల జోరు

## వివిధ పార్టీలకు చెందిన 30మంది బీఆర్ఎస్‌లో చేరిక





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్-అక్టోబర్ 5:

అచ్చంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీలోకి ప్రతిపక్ష నేతల నాయకులు వలసల బాట పడుతున్నారు. గురువారం రెండవవార్డు సాయినగర్ కాలనీకి చెందిన నలుగురు, 20 మంది జెసిబి ఆపరేటర్లు అదేవిధంగా బల్మూర్ మండలం కొండనాగుల గ్రామానికి చెందిన ఆరుగురు, కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో పార్టీలో చేరారు. పెద్ద ఎత్తున అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, బల్మూర్ ఎంపీపీ అరుణ, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ చంద్రమోహన్, ఉప సర్పంచ్ యూసుఫ్, కౌన్సిలర్ సుంకరి నిర్మలబాలరాజు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాలను

# డీటీడీఓ ఆకస్మిక తనిఖీ



- మన్ననూరు జిసిసి గోదాం నుండే సరుకులు తెచ్చుకోవాలి
- విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా వహిస్తే చర్యలు తప్పవు
- డిటిడిఓ కమలాకర్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 5:**

జిల్లా యంత్రాంగం ఆశ్రమ వసతి గృహాలు, పాఠశాలల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినీలకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని డిటిడిఓ కమలాకర్ రెడ్డి హెచ్చరించాడు. గురువారం అచ్చంపేట మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఏ విధంగా అందిస్తున్నారనే విషయంపై క్షుణంగా దగ్గర ఉండి విద్యార్థులతో పాటు భోజనం చేయడం జరిగింది. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను సందర్శించారు. రోజు వారిగా విద్యార్థులకు నిల్వ ఉన్న వాటర్ ఇవ్వకుండా రెగ్యులర్గా సరఫరా మంచినీటిని ఇవ్వాలని, అదేవిధంగా మన్ననూరు గ్రామంలో ఉన్న గిరిజన కార్పొరేషన్ కార్యాల యం నుండి విద్యార్థులకు నిత్యవసర సరుకులు అక్కడి నుండే తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడుతనూ రు లింగయ్యకు సూచించాడు. పాఠశా లలో విద్యార్థులకు విద్యాబోధన ఎంతవర కు కొనసాగింది విద్యార్థుల ప్రమాలికలు ఏ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకు న్నారు. ఉపాధ్యాయులు రోజువారీగా హాజ రు శాత పట్టికను సంపూర్ణంగా పరిశీలిం చడం జరిగింది. వసతి గృహంలో హాజరు శాతం తగ్గకుండా విద్యార్థులు పాఠశాలలో సక్రమంగా ఉండే విధంగా ఉపాధ్యాయు లు ప్రత్యేక దృష్టి తీసుకోవాలని సంబో ధించాడు. విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఘాటుగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిడిఓ తో పాటు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శంకర్ నాయక్, ఏసిఎంఓ తిరుపతయ్యలు ఉన్నారు.







## కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు

# మహర్దశ

**కురవి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 05:**

కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ వచ్చిందని కురవి జడ్పీటిసి బండి వెంకట్ రెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. నేడు కాకులబొడు తండా నుండి భీమా తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు మరియు జంగిలి గొండ ఎక్స రోడ్ నుండి కాకులబొడు తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు మొత్తం 2 కోట్ల 40 లక్షలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో మంజూరీ అయిన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి తండాకు సీసీ రోడ్లు, బీటీ వచ్చినాయని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని, కాని కేసీఆర్ గిరిజనులను అభివృద్ధి లో అగ్రభాగాన నిలిపారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ కి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కాకులబొడు తండా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాణోత్ భద్రు, నేరడ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లెపాక మధు, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు కిషన్, ఉప సర్పంచ్ వీరేందర్, నాయకులు వీరన్న, శంకర్, బాబురావు, భిక్షపతి, సేవ, శ్రీధర్, రమేష్, లింగన్న, సిరి, లక్కు, బిచ్చు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగాహెల్త్ క్యాంపును

# సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 05:**

ఈనెల 7న పట్టణ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో బ్రాహ్మణ అఫీసనల్ ప్రొఫైషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేటు డాక్టర్ ఫోరం అధ్య క్షుడు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తెలిపారు.పట్టణ కేంద్రంలో ఉచిత మెగా క్యాంపు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా బ్రాహ్మణ ఆఫీషనల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ తో కలిసి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ ఎన్. సుధాకర్ రావు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో గుండె పరీక్షలు, నరాలకు సంబంధించిన వ్యాధులు క్యాన్సర్ తో బాధపడుతున్న వారికి జనరల్ ఫిజీషియన్ లాంటి వ్యాధులతో చాలా రోజుల నుండి బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, విశిష్ట అతిథి ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక, డిఎంహెచ్ఓ అంబరీష్, బ్రాహ్మణ అఫీషియల్ మరియు ప్రొఫెషనల్ క్యాంప్ చైర్మన్ కామరాజు నరేందర్, జనగామ డిసిపి సీతారాం లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు కొల్లావజ్జుల రమేష్ శర్మ, మండల అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు,సంయుక్త కార్యదర్శి అలహరి శ్యామ్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా

# కోరే రేణయ్య నియామకం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 5:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన కోరే రేణయ్యను నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించి నియామక పత్రా న్ని అందించడం జరిగిందని రేణయ్య గురువారం ఒక ప్రక టనలో తెలిపాడు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ శాసనసభ్యుడు డాక్టర్ వంశీకృష్ణ నియామక పత్రాన్ని అంద జేశారన్నారు. ఈ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి అంచలంచలుగా ఎదుగుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు కల్పించినందుకు వంశీకృష్ణకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపాడు. గతంలో రేణయ్య 2005 సంవత్సరంలో ఎన్ఎస్‌యుఐ, ఎంవిఎస్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా మహబుబ్ నగర్‌లో ఉంటూ ఎన్ ఎస్ యు ఐ బలోపేతం కోసం కృషి చేయడం జరిగింది. తదానంతరం అచ్చంపేట ఎన్ఎస్‌యుఐ తాలూకా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొని అచ్చంపేటలో విద్యారంగ సమస్యల పైన ఎనలేని కృషి చేయడం జరిగింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఉమ్మడి మహబూబ్ నగర్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపైన



నిరంతరం పోరాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని త ప్పుడు కేసులు బనాయించిన వాటిని అన్నిటిని అధిగమించి నిరంతరం ప్రజా సమస్యలపైన స్పందిస్తూ ఉండడం జరుగు తుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు కల్పిం చిన డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియమాకానికి సహకరించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పీసీసీ ఉపాధ్య క్షుడు మల్లు రవి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.